

JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్తుల ప్రపంచం

సెప్టెంబరు 2024

నన్ను విచారించుటకును, ప్రేమ చూపించుటకును, నడిపించుటకును, యేసు కలరు; ఆయనే...

# విచారించు దేవుడు!




TECH - 8

# చరవాణిని నియంత్రించు!

**వందనములు స్నేహితుల్లారా! "చరవాణిని నియంత్రించవచ్చును" అనే ఈ శీర్షిక ద్వారా మిమ్మల్ని మరలా కలుసుకొనుటలో మిక్కిలి సంతోషము.**

వేగముగా అభివృద్ధి చెందుచున్న ఈ సాంకేతిక ప్రపంచములో, చేతికి చక్కగా ప్రపంచమునే మన చేతిలోనికి తీసుకొని వచ్చే శక్తి కలిగిన చరవాణిలో, అనేక మంచి విషయములు అదే సమయమునందు అనేక కీడులు ఉన్నవి. మన యొక్క సమయమును దొంగతనము చేసే అనవసరమైన విషయములను తప్పించి అందులో గల మంచివాటిని ఈ నెల తెలుసుకొనబోవుచున్నాము.

చరవాణి ద్వారా అనేక విషయములు మనము చేసినను, ఈ రోజులలో చరవాణి ఎక్కువగా వినియోగించబడుట సామాజిక వెబ్ సైట్ల కొరకు మాత్రమే. సామాజిక మాధ్యమములు కాలమునకు తగినదానివలె orkut, facebook, twitter, Instagram, threads అని అభివృద్ధి చెందుతూనే ఉన్నవి. ఇది పెద్దమొత్తములో కాలక్షేపముకొరకే వినియోగించబడుచున్నది. అందులోనే కొన్ని సమాజిక మాధ్యమములు మనము జీవితములో అభివృద్ధి అదే సమయములో, సరైన మార్గములో వెళ్లుటకును మనకు సహాయకరముగా ఉంటున్నది. అందులో ఒక వెబ్ సైట్ పేరే linkedin.



లింక్డ్ఇన్ అనేది ఉద్యోగము వెదికేవారికొరకు ప్రత్యేకముగా రూపొందించబడిన వెబ్ సైట్. ఇందులో మీరు ఇష్టపడిన ఉద్యోగమును వెదకవచ్చును. లెక్కలేనన్ని కంపెనీలు, కంపెనీల యొక్క ప్రతినిధులు (HR) శాఖలు వివరాలు అన్నీ ఈ సామాజిక మాధ్యములలో ఉండును. అందులో మీరు మీ కొరకు ఒక అకౌంటును ప్రారంభించి, అందులో మీ యొక్క సొంత వివరములను నమోదు చేసినట్లయితేనే చాలును. ఈ వెబ్ సైట్లో చూపించే కంపెనీలు మిమ్మల్ని ఇంటర్వ్యూ (interview) కు పిలిచి, తర్ఫీదు తీసుకొనువారికి ఉద్యోగ అవకాశములనందించెదరు. మీరు కూడ ఈ linkedin మాధ్యమములో మీ యొక్క చదువుకు తగిన ముఖ్యమైన కంపెనీలను ఎంపికచేసి మీ యొక్క ఉద్యోగముకొరకైన అభ్యర్థనను పంపవచ్చును.




ఈ కాలములో ఒకరు ఉద్యోగమును వెదకుట ద్వారా వారి నియామకం వరకు అన్ని LinkedIn ద్వారానే జరుగుచున్నది. అదిమాత్రమే కాదు, పలు రకాల సంస్థలలో ప్రతినిధులు (HR) శాఖలు, ఇంటర్వ్యూకు అభ్యర్థులను ఆహ్వానించుటకు ముందుగా, LinkedIn ద్వారా వారియొక్క సొంత వివరములను చదివి, సామర్థ్యము కలిగినవారా అన్నదానిని తెలుసుకొనుచున్నారు. Fresherగ ఉండినను సరే, అనుభవము నిండిన వారిగా ఉండినను సరే, LinkedIn పేజీలో మన యొక్క సొంత వివరములు (Profile) తగిన సమయములలో పునరుద్ధరించుకోవచ్చును అవసరము. ఏలయనగా, LinkedIn సొంతవివరమును (Profile) ఉంచి మాత్రమే మనకు మూల్యాంకనం చేస్తారు.

**ప్రియమైన యవ్వనస్థులారా, ఒకవేళ మీరు కూడ ఉద్యోగమును వెదికే వారిగా లేదా ఉద్యోగము కోల్పోయిన వారిగ ఏమి చేసేది అని తెలియకుండా దిగ్భ్రాంతికి గురవుతూ ఉండవచ్చును. చింత వద్దు! "ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయనమీద వేయుడి." (1 పేతురు 5:7) అని లేఖన వాక్యము చెప్పుచున్నది. కాబట్టి మీ యొక్క చింతలను యేసయ్య వద్ద ప్రార్థించండి. మీ యొక్క చరవాణిలో వ్యర్థముగా సమయమును ఖర్చుచేయకుండా, ఇటువంటి ఉపయోగము గల విషయములకు ఖర్చు చేయ్యండి. ప్రభువు నిశ్చయముగా ప్రార్థనను విని ఆశీర్వదించును.**

# ప్రధాన ద్వారము



**నాకు ప్రియమైన యవ్వన కుమారుడా(ర్తె) !**

యేసు క్రీస్తు మధురమైన నామములో నా యొక్క ప్రియమైన శుభములు! గడచిన నెల మొత్తము కనుపాపవలె మిమ్మల్ని కాపాడిన దేవుని స్తోత్రించుచున్నాను. మనము జీవించే ఈ లోకము పలు సందర్భములలో స్వార్థముగానే కనబడుచున్నది. మరొకరిని గురించి ఆలోచించకుండా అన్నింటిని తనకొరకు స్వార్థముగా ఆలోచించే మనస్తత్వము కలిగినదిగా ఉన్నది. వేదనతో, దుఃఖముతోను బాధపడే ప్రజలను ఎందుకు అని అడుగుటకో, విచారించుటకో కూడ మనస్సు లేని స్వార్థమైన జీవితమును నేడు మనము జీవిస్తున్నాము.

**కాని మనయొక్క దేవుడు అలాకాదు, “నీవు ఎలా ఉన్నావు? నీకు నేను ఏమి చేయవలెను?” అని విచారించి, మన యొక్క పరిస్థితిని బాగా అర్థం చేసుకొని సహాయము చేసేవారు.**

◂ అనాథగా తిరిగిన హాగరును చూచి, “ఎక్కడినుంచి వచ్చుచున్నావు? ఎక్కడికి పోవుచున్నావు?” అని విచారించి, బానిస స్త్రీగా ఉండినను ఆమెకొరకైన ఆదరనను ఇచ్చి, ఆమె యొక్క అంగలార్పును విని ఆమెకు ఒక మార్గమును చూపారు.

◂ దారి పక్కన కూర్చొని బిక్షమెత్తుకొనుచున్న బర్తలొమెయి యొక్క స్వరమును వినిన వెంటనే యేసు, నిలిచి, “నేను నీకు ఏమి చేయవలెను కోరుచున్నావు” అన్నారు. పలువురు అతనిని అణచాలి అని చూసినను, అతని యొక్క విశ్వాస స్వరమును దూరమున విన్న యేసు అతనియొక్క బాధ తొలగించే విధముగా అతనిని విచారించి అతని కన్నులను తెరచారు.

◂ 38 సంవత్సరములు మనుష్యుల ద్వారా తృణీకరించబడి, బంధువుల చేత ద్వేషించబడిన ఒక మనిషిని యేసు వెదకి వచ్చి “స్వస్థపరచబడ గోరుచున్నావా”? అని అడిగారు. పలుమార్లు తన జీవితము ముగిసినది, మరొక జీవితము లేదు అని విరిగిపోయిన అతనిని తనయొక్క విచారణచేత విడుదలననుగ్రహించి ఒక వెలుగును చూపించారు.



దీనిని చదివే యవ్వనస్థులారా, అనేక సమయము **‘నన్ను విచారించుటకు మనిషి లేదు, ప్రేమ చూపించుటకు ఎవ్వరూ లేరే,’** అని ఆశతో నిలబడుచున్నావా? మిమ్మల్ని విచారించి, మీ యొక్క అంతరంగ వేదనను అర్థం చేసుకొనుటకు దేవుడు ఒకరున్నారు. మీ కొరకే అందమైన ప్రణాళికలను ఇచ్చి, జీవితములో పలు ఆశీర్వాదములను, విజయములను ముందుగా నిర్ణయించిన దేవుడు మీకు కలరు, ఆయనను ఆనుకొని, ఆయనతో కలిసిన ఒక జీవితమును జీవించుటకు మీరు అప్పగించుకొనునప్పుడు, అనేకులకు ఆశీర్వాదకరముగా మారవచ్చును.





నిన్ను విచారించి హెచ్చించిన యేసు! తన ప్రజలను విచారించుటకు,

**నిన్ను ఆహ్వానించుచున్నాడు!**

నీ నిమిత్తము అనేకులు ఆదరణ పొందెదరు!

నీవు లేచి నిలబడు!

క్రీస్తు పరిచర్యలో
మోహన్ సి. లాజరస్



# జార్జ్ VS క్రీడ

చిన్న వయస్సులోనే చదువులోనే క్రీడలోను వర్ధిల్లి అనేక బహుమతులను పొందుకొని, FOOTBALL ఆటలో STATE LEVELలో ఎంపికచేయబడి నేటికి ఒక ఇంజనీరుగా ఉద్యోగము చేస్తున్న సహో. జార్జ్ అబ్రాహాము, తన యొక్క విజయము యొక్క రహస్యమును సాక్ష్యమును మనవద్ద పంచుకొన బోవుచున్నారు. రండి అడిగి తెలుసుకుందాము.





**హలో జార్జ్ !! మీ యొక్క కుటుంబము మరియు చిన్ననాటి ప్రాయమును గురించి చెప్పండి?**

నేను శ్రీ స్పర్జన్ కుమార్, శ్రీమతి కళారాణి కుమార్ దంపతులకు రెండవ కుమారునిగా ముంబైలో పుట్టి పెరిగాను. నాకు ఒక అన్న ఉన్నారు. అతడు సొంతముగా ఒక కంపెనీని నిర్వహించుచున్నాడు. నా యొక్క స్వంత ఊరు తిరునల్వేలి. నా యొక్క తండ్రిగారి వివాహమునకు ముందు ఉద్యోగము కొరకు ముంబైకు వచ్చి ఇక్కడనే settle అయ్యారు. నేను ఒక పారంపర్యమైన క్రైస్తవ కుటుంబములో జన్మించినందువలన క్రైస్తవ పద్ధతి ప్రకారముగా పెంచబడ్డాను. ప్రతి ఆదివారము కుటుంబముగా మేము ఆలయమునకు వెళ్ళేవారము. మేము చిన్న పిల్లలుగా ఉండేటప్పుడే కన్నవారు మాకు వాక్యమును నేర్పించి, దానిని కంఠస్తము చేయిపించెదరు. చిన్నవయస్సులోనే ఆలయములో జరిగే అన్ని కార్యక్రమములోను నన్ను ప్రోత్సహించి కలుసుకొనునట్లు చేసెదరు. పాఠశాలలోను నేను మంచి విద్యార్థిగా ఉన్నాను. పాఠశాలలో నా కొరకు ఒక మంచి పేరు ఉండినది.

**సూపర్... మీ యొక్క కుటుంబమును గురించి చెప్పారు... మీకు చిన్నవయస్సునుంచే క్రీడమీద ఆసక్తి ఉండినదా?**

అవును, చిన్ననాటినుంచి క్రీడలమీద నాకు ఎక్కువ ఆసక్తి ఉండేది. Chess, carom వంటి indoor games ఆట్లాడేవాడిని. అదిమాత్రమే కాకుండా athleticsలో 100m, 200m పరుగుపందెములలోను ఎక్కువ medals తీసుకొనియున్నాను. 7వ తరగతి చదువుచున్నప్పుడు స్నేహితులతో కలుసుకొని ఆట్లాడుటకు ప్రారంభించాను.




అప్పటినుంచి నాకు football మీద ఎక్కువ ఆసక్తి కలుగుటకు ప్రారంభించినది. దానికి తరువాత Coaches నన్ను Train చేయుటకు ప్రారంభించారు. కఠిణముగా శ్రమించి రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యాను. దీని ద్వారా ఎక్కువ అవార్డ్స్ తీసుకొనియున్నాను. చాలా పిచ్చిగా ఆడెవాడిని.

**Wow సూపర్...! ఏమేమి అవార్డ్స్, దేనికొరకు తీసుకొనియున్నారు అని చెప్పగలరా?**

చదువులోను క్రీడలోను దాదాపుగా నేను 250 సర్టిఫికెట్లకుపైగా తీసుకొనియున్నాను. 100 మీటర్ 200 మీటర్ పరుగు పందెములు మరియు లాంగ్ జంప్ వంటివాటిలో కలుసుకొన్నందువలన నాకు అందులో ఎక్కువ పథకములు (Medals) లభించింది. ఇది కాకుండా extra-curricular activitiesకొరకు అనేక certificates పొందుకొనియున్నాను. పాఠశాలలో బాగా చదివినందుకు Trophy తీసుకొనియున్నాను. చిన్న తరగతిలోనుండి పదవ తరగతి వరకు చేయబడిన మార్కుల జాబితాలో "సంవత్సరమునకు ఉన్నతమైన విద్యార్థి" (Best Student of the Year) అనే ఒక Trophyని కూడ తీసుకొనియున్నాను. Football క్రీడకొరకు అనేక shields మరియు సర్టిఫికేట్లు పొందుకొనియున్నాను. అలా కొంచెం కొంచెముగా హెచ్చించబడి జాతీయ స్థాయి ఫుడ్ బాల్ వీరునిగా, అమెరికాలో కాలిఫోర్నియాలో గల San Diegoలో జరిగిన GYLSలో (The Global Youth Leader's Summit) రెండు సార్లు ఇండియాను ప్రాతినిధ్యం వహించాను.





**ఇన్ని పథకములును, సర్టిఫికేట్లను పొందుకొనిన మీరు ఖచ్చితంగా ఒక శ్రేష్ఠమైన క్రీడా వీరుడే.!! సరే... పుట్ బాల్ ఆడేటప్పుడు ఎక్కువ గాయములు కలుగుట సహజము. అలా గాయపడి మరచిపోలేని అనుభవము ఏదైన ఉన్నదా?**

Football ఆట్లాడేటప్పుడు దెబ్బలు తగులును. పలు సందర్భములలో అలా తగిలిన చిన్న చిన్న గాయములకు ప్రార్థన చేసి, మందులు వాడినట్లయితే సరైపోవును. కాని 2023వ సంవత్సరము ఫిబ్రవరి నెల ఒకరోజు నేను క్లబ్బులో ఆట్లాడుచుండినప్పుడు defender తాకిడిచేసినందువలన నా యొక్క దెబ్బతగిలినది. ఎప్పుడు దెబ్బలు తగిలేదానివలే తలంచి నేనే మందులు మాత్రలు తీసుకుంటూ వచ్చాను. ఒక వారమునకు తరువాత నాకు ఆ నొప్పి తగ్గలేదు. కాలు ఎక్కువగా ఉబ్బుటకు ప్రారంభించినది. కాలు నొప్పిచేత నా వల్ల రాత్రంతా నిద్రపోలేకపోయాను. రాత్రి పూట లేచి కూర్చొని కాలును తడుముకుంటూ ఉండేవాడిని. కుంటు కుంటూనే నడిచేవాడిని. నా వల్ల ఒంటరిగా నడుచుటకు కుదరదు. ఇంకొకరి సహాయముతోనే నేను నడిచేవాడిని. డాక్టరు వద్దకు వెళ్లి X-ray తీసి చూసినప్పుడు. ఆరు నెలలు మందులు తీసుకొనవలెను మరియు Physiotherapy చెయ్యవలెను అని, కాలును కదిలించకుండా ఉంచుకొనియుండినట్లయితేనే సరైన అవకాశమున్నది అని చెప్పి మందులు ఇచ్చారు.



కాలులో దెబ్బతగిలినందువలన ఆట్లాడుటకు కుదరకుండా మిక్కిలి సొమ్మసిల్లిపోయాను..



**డాక్టరు చెప్పినట్లుగానే మందులు తీసుకొని physio చేస్తూ వచ్చినది ఫలితమిచ్చినదా? ఎలా దానినుంచి స్వస్థతపొందుకొన్నారు?**

10 రోజులు మందులు తిని physio చేసి కూడ నాకు నొప్పి తగ్గనేలేదు. ఈ పరిస్థితిలో నా పరిస్థితిని చూసి మిక్కిలి మనస్సు విరిగిపోయిన నా కన్నవారు రండి ప్రార్థించుదాం కార్యక్రమములో పాలుపంచుకొనునట్లు నన్ను ప్రోత్సహించారు. 2023వ సంవత్సరము మే నెల మేము కుటుంబము కూర్చొని ప్రతినెల చివరి ఆదివారము ప్రసారమయ్యే అద్భుత మహోత్సవమును చూస్తున్నాము. అప్పుడు Mohan uncle ప్రార్థనలో "జార్జ్ అబ్రాహాము" అని నా పేరును చెప్పి పిలిచినదే కాకుండా, నా వ్యాధిని కూడ చెప్పి, యేసు క్రీస్తు ఇప్పుడు స్వస్థత ఇచ్చుచున్నారు అని చెప్పారు. ఆ ప్రార్థన నన్ను మిక్కిలి ఉత్సాహపరచుటతో పాటు, నాలో ఒక క్రొత్త నమ్మకమును నింపినది. నా హృదయములో అంతులేని సంతోషం. ప్రార్థించిన మూడవ రోజునుంచి లేచి ఎవరి సహాయము లేకుండా నడిచి అంగడికి వెళ్లుటకు ప్రారంభించాను. ఒక వారము తరువాత నేను ఫుట్ బాల్ ఆటను ఆడుటకు మైదనమునకే వెళ్లాను. కాలులో దెబ్బ తగులుటకు ముందు ఎలా ఆట్లాడానో, దానికన్నా ఎక్కువ పరుగెత్తి ఆట్లాడాను. ఇప్పుడు నా కాలులో ఎటువంటి సమస్య లేదు. దానికి తరువాత ఎటువంటి మందు మాత్రలు నేను తీసుకొనలేదు. "ఆరు నెలలు మందులు తీసుకొనవలెను, విశ్రాంతి తీసుకొనవలెను" అని చెప్పిన వైద్యుడు, ఒకే నెలలో సరైనది చూచి దిగ్భ్రాంతికి గురయ్యారు. ఇది యేసయ్య ద్వారా మాత్రమే అయ్యినది అని నేను చెప్పగలను.

**సూపర్... ఇంత గొప్ప అద్భుతమును చేసిన ప్రభువుకొరకు ఏమి చేశారు?**

ప్రభువుకు నాకు గల సంబంధములో ఇంకా ఎదుగుటకు ప్రారంభించాను. నాకు ఇంత త్వరగా స్వస్థత లభించినదానిని చూసిన నా స్నేహితులు అందరికి మిక్కిలి ఆశ్చర్యము. అందువలన నాకు జరిగిన అద్భుతమును వారికి చెప్పుటకు ప్రారంభించాను. చాలా శిబిరములలో కలుసుకొని నా ఆత్మీయ జీవితమును మెరుగుపరచుకుంటున్నాను. నా వల్ల సాధ్యమైన చిన్న చిన్న పరిచర్యలను చేస్తూ వచ్చుచున్నాను. ముంబైలో BE Computer Science ముగించి అక్కడే ఉద్యోగము చేస్తూ వచ్చిన నేను, ప్రస్తుతం బెంగళూరులో గల ఒక కంపెనీలో Data ఇంజనీరుగా ఉద్యోగము చేస్తున్నాను. అంతేగాక ముంబై కార్టర్ రోడ్డులో గల లియో క్లబ్బుయొక్క సభ్యునిగా ఉన్నాను.



**యవ్వనస్థులకు ఏమి చెప్పదలచుచున్నారు?**

నేటి తరములో అందరు ఇంటిలో నుంచి అన్నింటి సాధించాలి అని తలంచుచున్నారు. అది తప్పు. మీరు శారీరక దారుఢ్యం పొందుకొనవలెనంటే బయటికి వచ్చి ఆట్లాడవలెను. బయటికి వచ్చి ఆట్లాడుటకు ఇంట్లో ఆట్లాడుటకు చాలా వ్యత్యాసములు ఉన్నది. బయటికి వెళ్లునప్పుడు ఓపికతో నేర్చుకొనవచ్చును, ఉత్సాహముగాను ఉండవచ్చును. మైదానములోనికి వెళ్లి ఆట్లాడనివారు మిక్కిలి సోమరితనముగా ఉండెదరు. కాబట్టి బయటికి వచ్చి ఆట్లాడుట చాలా మంచిది. అదే విధముగా సువార్త ప్రకటించాలి అంటే, బయటికి వచ్చి మీ వల్ల సాధ్యపడిన చిన్న చిన్న పరిచర్యలను చేయవచ్చును. మీ యొక్క సాక్ష్యమును మరొకరికి పంచుకొనునప్పుడు ప్రభువుయొక్క నామము మహిమపరచబడును. అందుకు యేసు మీకు కృపను అనుగ్రహించును. ఉత్సాహకరముగా ఉండండి! బయటికి బయలు వెళ్లండి!!

**ప్రియమైన యవ్వనస్థులారా! సామెతలు 13:4లో "సోమరి ఆశపడును గాని వాని ప్రాణమునకేమియు దొరకదు" అని చెప్పినట్లుగా సాధించవలెను విజయమును పొందుకొనవలెను అనే కోరిక మాత్రము ఉండినట్లయితే చాలదు., సహోదరుడు జార్జ్ వలె ప్రయత్నించండి! చిన్న చిన్న గాయములను ఓటములను చూచి సొమ్మసిల్లి పోయి కృంగిపోకుండా, నొప్పులను తట్టుకొని, సోమరితనాన్ని తొలగించి ముందుకు వెళ్లుటకు ప్రయత్నించండి. ప్రభువు మీకు తోడుగా ఉండును!!**





"జనముమీదికి జనమును రాజ్యముమీదికి రాజ్యమును లేచును." (మత్తయి 24:7).

# ఉజ్జీవమును ఉపద్రవమును విడదీయలేము!

భాగము-2



మైది, కుక్కీ ప్రజలకు మధ్యలో కలిగిన ఘర్షణ కారణముగా మణిపూర్ రాష్ట్రము గడచిన ఒక సంవత్సరమునకు పైగా అల్లర్లను ఎదుర్కొనుచున్నది. గడచిన నెల ప్రజలకు వ్యతిరేకముగా ప్రజలు, రాజ్యమునకు వ్యతిరేకముగా రాజ్యము లేచి, చాలా వేలకొలది ప్రజలు ఒకరిని ఒకరి తాకిడి చేసి మరణములు జరిగినదానిని గురించి చూశాము. ఈ నెల మతవాదులు క్రైస్తవులకు వ్యతిరేకముగా లేచి సంఘములను హింసించుటను గురించి చూడబోవుచున్నాము. మణిపూరులో నెలలసంఖ్యలో కొనసాగుతూ వచ్చుచున్న ఈ హింసాఖాండలో గృహములు, వ్యవసాయ భూములు, వాణిజ్య ప్రాంగణములు అని విస్తారమైనవి కాలి బూడిదయైనవి. ఇటువంటి పరిస్థితిలో 50,000కు పైబడిన ప్రజలు నివాస స్థలములను వదిలి వేరే స్థలములకు వలసవెళ్ళియున్నారు. ఈ హింసాకాండలో సుమారు 400 దేవాలయములు కాల్చబడినట్లుగా నివేదికలు తెలియజేయుచున్నవి. అనేక పరిశుద్ధ సంఘాలు ప్రజలు హింసించబడినప్పుడు, వందలకొలది సంఘములు నేలకూల్చబడియున్నది.

తెగ ప్రజలు జీవించే కొండలప్రాంతములో విస్తారమైన క్రైస్తవులును జీవించుచున్నారు. ఇక్కడ విస్తారమైన క్రైస్తవ దేవాళయములు కలవు. హింసాఖాండ జరిగినప్పుడు మతవాదులు క్రైస్తవ దేవాళయములను గురిపెట్టి తాకిడిచేసియున్నారు. కొన్ని సంఘములను నిప్పు పెట్టి కాల్చియున్నారు. కుక్కీ తెగ ప్రజలయొక్క దేవాళయములు మాత్రమేకాదు, మైదీ తెగ ప్రజలయొక్క వందలకొలది దేవాళయములు దోచుకొనబడి, అగ్నిఆహుతి కాబడినది. ఇవన్ని జరుగుటకు కారణము ఏమి? ఇది ఉజ్జీవమునకు ప్రారంభము…!!

నేటి రోజులలో మణిపూరులో హింసాకాండవలె అపొస్తలుల రోజులలోను సౌలు అనే మనుష్యుడు సంఘములను హింసించాడు అని అపొస్తలుల 9వ అధ్యాయములో చదువుచున్నప్పుడు తెలుసుకొనుచున్నాము. సౌలు, క్రైస్తవులను హింసించుట, సంఘములను నాశనముచేయుట, వంటి పలు కార్యములకు కారణముగా ఉండుటతోపాటు, స్తెఫను చంపబడుటకు సహాయముగా ఉన్నాడు. (అపో. 8:1). ఈ సౌలును దేవుడు ముట్టాడు, ఇతడు ఎవరు అని సౌలు ఆశ్చర్యపడినప్పుడు, "నీవు హింసించుచున్న యేసును;" అని తనను యేసు పరిచయం చేసుకున్నారు (అపో 9:5).

ప్రభువైన యేసు క్రీస్తు, సౌలును తన వెలుగుచేత కలుసుకొని, అతనితో మాట్లాడారు. అననీయ అనే శిష్యుని ద్వారా, సౌలును దృష్టిపొందునట్లు చేసి, పరిశుద్ధ ఆత్మచేత నింపబడి బాప్తిస్మము పొందుకొనజేసెను. దానికి తరువాత సౌలు ఆలస్యము చేయకుండ క్రీస్తు, దేవుని యొక్క కుమారుడు అని ప్రసంగించుటకు ప్రారంభించాడు. నాడు మారుమనస్సు పొందిన సౌలు, క్రీస్తు యొక్క ఆజ్ఞకు లోబడి నడుచుకొనుటకు తనను పూర్తిగా అప్పగించుకొనెను. సంఘమును హింసించిన సౌలు, మారుమనస్సుపొందిన తరువాత పౌలుగా మారారు. ఇతను అంతమువరకు వెనుతిరగలేదు, యేసుకొరకు తాను ప్రయాణించిన స్థలములలో సంఘములను ప్రారంభించుటకును, ప్రజలను ఆదాయము చేయుటకు ప్రారంభించెను.

**ఇదేవిధముగా, నేటికి మణిపూరులో గల సంఘములని హింసించే సౌలువంటి మనుష్యులను, ప్రభువు తమ యొక్క వెలుగైనటువంటి వాక్యముచేత కలుసుకొని వారిని పౌలుగా మార్చును! అదిమాత్రము కాకుండా అననియ వంటి శిష్యులను మణిపూరులో ఉజ్జీవముకొరకు ఉపయోగించును. పౌలులో యేర్పడిన ఆ మారుమనస్సు మణిపూరులో గల కలహకారులవద్ద కలుగును, ఆ రాష్ట్రములో అనేక పౌలులు లేచునప్పుడు ఉజ్జీవమును మనము ఖచ్చితముగా చూడగలము!**

# చూడగానే తప్పిపోయాను




అన్నా, నేను ఒక IT కంపెనీలో software engineer పనిచేయుచున్నాను. నా వల్ల phoneలో అశ్లీలమైన దృశ్యాలను చూడకుండ ఉండలేను. మరల, మరల నేను ఆ ఇచ్చయైన పాపమునే చూస్తున్నాను. గంటలకొద్ది ఫోనులో దీనినే చుస్తున్నందువలన ఉద్యోగములో నా వల్ల శ్రద్ధ చూపలేకపోవుచున్నాను. నా యొక్క performance సరిగ్గా లేనందువల్లన ఉద్యోగము కూడ కొల్పోయే అపాయమునకు వచ్చాను. ఇది ఏదీ నా యొక్క తల్లిదండ్రులకు తెలియదు. ఒక వైపు పాపపు పోరాటము మరొవైపు ఉద్యోగ సమస్య ఇంకొ వైపు అపరాధ భావన; ఇలా కష్టాలలో తగులుకొనియున్నాను. Please, దీనినుంచి నేను ఎలా బయటికి రావలెను అనే ఒక స్పష్టమైన సలహాను ఇవ్వండి అన్నా.

- సెల్వా, చిత్తూరు.

ప్రియమైన తమ్ముడు సెల్వా, మీ యొక్క వేదనను అర్థం చేసుకొనుటకు అవుచున్నది. కోరుకొన్నది చేయలేకుండా ఇష్టపడనిది చేయుచున్నాను అనే బాధ వేదన మిమ్మల్ని వాదించుచున్నదానిని నేను బాగ గ్రహించుచున్నాను.

సెల్వా, ఎటువంటి లోతైన అగాధం నుండి, బయటికి వచ్చుటకు ప్రయత్నించినట్లయితే ఖచ్చితముగా బయటికి రావచ్చును. ఈ పాప బానిసత్వమును అటువంటిదే. సెల్వా, మీరు 'క్రింద పడియున్నానే' అని చింతించుచున్నారు. కాని ఈ పాపపు అలవాటు ఒక బానిసత్వముగా మారుటకు 4 Stages ఉన్నది.

**Stage 1 – Slip:** ఒక సర్కిల్ ఏర్పడును. ఆ సర్కిల్ ఏర్పడునప్పుడే అధిగమించియుండినట్లయితే ఈ పాపమునుంచి తప్పించుకొనియుండవచ్చును. లేదా, దేవుడా నాకు సహాయము చేయండి అని బ్రతిమాలుకొనియుండినట్లయితే ఆ సర్కిల్ నుంచి బయటికి వచ్చియుండవచ్చును.

**Stage 2 – Symptoms:** తరచు ఏర్పడే లేదా తరచు చేసే అలవాటగును.

**Stage 3 – Sin:** పాపముగా కమ్ముకొనును.

**Stage 4 – Strong hold:** కోటగా శాశ్వత నివాసముగా కమ్ముకొనును.

ఇన్ని పరిస్థితులను దాటుకొనునప్పుడే పాపము శాశ్వతముగా మనతో నివాసముండదు.

- మొదటి మెట్టు, ఆలోచనలోనే ఈ పాపమును అధిగమించవచ్చును; కాని ఆలోచనలో ప్రవేశింపజేయుటవల్లనే, మనము జారుతున్నాము.
- చివరికి ఆ తొట్రపాటు సహజమయిపోవును. కాబట్టి తప్పుడైన దృశ్యములను చూడవలెనన్నటువంటి కోరిక మాటిమాటికి తోచుచున్నది.
- రోజులు గడిచే కొలది అది పాపముగా నివాసముంటూ, చివరిలో మనలను స్తంభింపజేయుచున్నది.

## ఈ పాపమును ఎలా అధిగమించుట?

- ఒంటరి సమయములను నివారించవలెను. సాధ్యమైనంత మట్టుకు ఒక బృందముగానో, లేదా స్నేహితులతోనో ఉండుటకు ప్రయత్నించండి.




- రాత్రిలో ఎటువంటి పనియైనను 09:30 గంటలకు పైన సెల్ ఫోను ఉపయోగించకూడదు అని నిర్ణయించుకొని, సెల్ ఫోనును Off చెయ్యండి.



- పగటి సమయములలో Whatsappలో వచ్చే అన్ని వార్తలను చదువుట మరియు Video's చూచుటను నివారించవలెను. కారణం, ఈ దృశ్యములు, మీ యొక్క ఆలోచనలను ప్రభావితం చేయవచ్చును.
- వార్తా పత్రికను చదివినను ప్రత్యేకముగా నివారించ వలసిన భాగములను చూచుటకును, చదువుటకును ప్రయత్నించవద్దు. కారణం, ఆ చిన్న, చిన్న చాయాచిత్రములు, చిన్న వార్తలు, మీ యొక్క మనస్సులో అనవసరమైన తలంపును కలిగించవచ్చును.
- వాహనములో వెళ్ళునప్పుడు, బస్సులో ప్రయాణము చేయునప్పుడు, చుట్టుప్రక్కల చూచుటను తప్పించవచ్చును. మీ యొక్క కన్నులు నేరుగా ఉండినట్లయితే ఆలోచన చక్కగా మారును.

**వీటన్నిటికి పైగా మీ యొక్క కన్నులకొరకును, ఆలోచన కొరకును ప్రార్థన చెయ్యండి. దేవుడు ఈ ఇచ్ఛను ప్రేరేపించే తలంపులను అధిగమించుటకు సహాయము చేయును.**

మిమ్మల్ని ఒంటరితనములో పడద్రోయుటకు సాతానుకు తెలియును...! కాని ఒంటరితనములో కాపాడి, విజయమునందించుటకు యేసయ్యే వల్ల అవుతుంది.
లేఖనములో గల వాక్యములను ఉచ్చరించి, జయమును పొందుకొనండి.

- **కన్నులకొరకైన వాక్యము:** నా శరీరమునకు వెలుగు (మత్తయి | 6:22,23; 5:28) నా కంటితో నిబంధన (యోబు 31:1).
- **హృదయముకొరకైన వాక్యము:** అన్ని జాగ్రత్తలతోను హృదయమును కాచుకొనుటకు (సామెతలు. 4:23)
- **ఆలోచనకొరకైన వాక్యము:** ఎటువంటి ఆలోచనయైనను క్రీస్తుకు లోబడి చెరపట్టేవారుగా ఉన్నాము (2 కొరింథీ. 10:5).

ఇలా అన్ని అవయవములను వాక్యము ద్వారా ఉచ్చరించి ప్రార్థించి, ఈ పాపమునుంచి జయమును పొందుకొనండి. 'అతిక్రమములను దాచిపెట్టువాడు వర్ధిల్లడు వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును.' (సామెతలు. 28:13) అని లేఖనము స్పష్టముగా చెప్పుచున్నది.



**సెల్వా, దేవుడు మీకు స్థిరమైన, నిరంతరమైన ఒక విడుదలను నుగ్రహించుచున్నారు. ప్రభువు ఇచ్చే అద్భుత విడుదలను పొందుకొని ఇంకా ఆయనకొరకు పనిచెయ్యండి. మీరు పాపమును అధిగమించి పరిశుద్ధముగా జీవించునప్పుడు, మీ యొక్క జీవితములో గందరగోళములు లేదా, హెచ్చుదల, విజయము నిశ్చయముగా వచ్చును. విడుదలను పొందుకొని విజయము వైపు ప్రయాణించుటకు శుభాకాంక్షలు! దేవుని కృప మీకు తోడుగా ఉండునుగాక!**



# శాంతికరమైన ప్రభువు యేసు!!



**"శాంతి మీకనుగ్రహించి వెళ్లుచున్నాను; నా శాంతినే మీ కనుగ్రహించుచున్నాను; లోకమిచ్చునట్టుగా నేను మీ కనుగ్రహించుటలేదు; మీ హృదయమును కలవరపడనియ్యకుడి, వెరవనియ్యకుడి" (యోహాను 14:27).**

నేడు అన్ని స్థలములలోను శాంతిలేని పరిస్థితి; ఉద్యోగ స్థలములో, వ్యాపార స్థలములో, పిల్లలయొక్క జీవితములో శాంతి ప్రభావితమైన ఒక వేదనకరమైన విషయము. +2 పరీక్షలో ఒక మార్కు తగ్గిపోయినట్లయితే పిల్లలకు శాంతి కోల్పోవుచున్నారు. గందరగోళము, ఉద్రిక్తతకు లోనవుతారు. 'ఎందుకు నాకు ఇలా జరుగుచున్నది, చనిపోదాము' అని తోచుచునది. ఒక మార్కులో శాంతి ప్రభావమునకు లోనగుచున్నది. ఒక చిన్న తలనొప్పి వచ్చినట్లయితే, ఇంట్లో శాంతి ప్రభావితమవుచున్నది, ప్రశాంతత కోల్పోవుచున్నాము. చిన్న విషయము కూడా మీ యొక్క శాంతిపై ప్రభావము చూపించి కలతకు గురిచేయుచున్నది. కారణము ఏమి? మీ యొక్క హృదయములో శాంతి లేదు. దేవుని శాంతి ఇంకా మీ యొక్క హృదయములో పాలన చేయుటలేదు. ఇలా శాంతిలేని పరిస్థితిలో జీవించుచున్న మిమ్మల్ని చూచి "నా పిల్లలారా! నా యొక్క సమాధానమును, దేవుని శాంతిని మీకు నేను ఇచ్చుచున్నాను" అని యేసుక్రీస్తు చెప్పుచున్నారు.

## యేసయ్య యొక్క శాంతి ఎటువంటిది?

నావలో శిష్యులతో యేసు ప్రయాణించినప్పుడు పెనుగాలి వీచి, అలలు లేచి, నావ మునిగిపోవునో అనే పరిస్థితిలో, యేసు నావలో ప్రశాంతముగా నిద్రించుచుండెను. ఈ పరిస్థితిలో శిష్యులు యేసయ్యను అత్యవసరముగా లేపారు. లేచి చూచినప్పుడు గాలి బలముగా వీచుచుండినందువలన, సముద్రము అలలచేత, నావ అల్లాడుచుండెను. యేసు వీటిని చూచి బయపడలేదు; ఆయన శిష్యులను చూచి "ఎందుకు బయపడుచున్నారు? మీ యొక్క విశ్వాసము ఎక్కడ" అని అడిగి, 'కురవకు ప్రశాంతముగా ఉండు' అని చెప్పెను. సముద్రము నిమ్మళమాయెను. అందరు బయపడి వణికినప్పుడు, యేసు చాలా ప్రశాంతముగా, శాంతితో లేచి నిలబడి ఏల బయపడుచున్నారు అని అడిగారు. అదే యేసు యొక్క శాంతి. ఈ యొక్క శాంతిని మనకు అందించునట్లుగా యేసు ఈ లోకమునకు వచ్చెను.

యేసు శాంతిననుగ్రహించుటకు లోకమునకు వచ్చినట్లయితే ఎందుకు మనుష్యుని యొక్క హృదయములో, శాంతి లేదు? ఎందుకు కుటుంబములో శాంతి లేదు? శాంతిలేని పరిస్థితినే మనము ఇక్కడ చూచుచున్నాము. ఒక మనుష్యుని యొక్క శాంతి ప్రభావితమవుటకు కారణము ఏమి?

## పాపము

ఏదో ఒక పాపము, మీ యొక్క హృదయమును మచ్చలాగ ఉండుటవలన, ఏదో ఒక పాపము వెంబడిస్తూ వస్తుండటం వలన మీ యొక్క శాంతి నేడు ప్రభావితమయి యుండవచ్చును. (పాపములో జీవించే మనుష్యునికి శాంతి లేదు – యెషయా 57:21).



సమాధాన ప్రభువయినటువంటి యేసు ఈ లోకములో సంచరించిన రోజులలో పాపియైనటువంటి ఒక స్త్రీ యేసయ్య పాదాల చెందకు వచ్చి పడి కన్నీరు విడిచి ఏడ్చెను (చదువుము – లూకా 7:37-50). తన కన్నీటితో యేసయ్య యొక్క పాదమును తడిపెను. ఆమె నోటితో యేసయ్య వద్ద ఏమి చెప్పలేదు అడగలేదు. ఆమె యొక్క హృదయము నొచ్చుకొని యేడ్చుచుండెను. 'యేసయ్యను ఈమె ఎలా ముట్టుకొనవచ్చును' అని చెప్పే స్థాయికి పాపములో జీవించుచుండిన ఒక స్త్రీ. కాని యేసయ్య యొక్క

కన్నులు ఆమెను పరీక్షించి చూచినది; ఆమె యొక్క పాపమే ఆమెలో ప్రభావమును తీసుకొని వచ్చినది; అందువలన శాంతిలేకుండా ఏడ్చుచుండెను. "నీ విశ్వాసము నిన్ను రక్షించెను, సమాధానము గలదానవై వెళ్లుమని ఆ స్త్రీతో చెప్పెను" అని చెప్పి యేసు ఆమె హృదయములో శాశ్వతమైన శాంతిని అనుగ్రహించెను. పాపము హృదయములో ఉండునంతవరకు శాంతి ప్రభావితమవుతూనే ఉంటుంది.

## వ్యాధి

"అందుకాయన కుమారీ, నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెను, సమాధానము గలదానవై పొమ్ము; నీ బాధ నివారణయై నీకు స్వస్థత కలుగునుగాక అని ఆమెతో చెప్పెను" (మార్కు 5:34).



12 సంవత్సరములు రక్తస్రావముగల రోగముచేత ఆమె యొక్క శరీరము ప్రభావితమయి ఎముక తోలుగా ఆమె ఉండియుండవలెను. శాంతిని కోల్పోయినది, ప్రశాంతత కోల్పోయినది. వ్యాధి కలుగునప్పుడు శాంతి ప్రభావితమగుచున్నది. కుటుంబములో ఒకరు వ్యాధిగ్రస్థులైతే కూడ మొత్తము కుటుంబము ప్రభావితమగుచున్నది. "నేను నిన్ను స్వస్థపరచి శాంతిచేత నింపెదను" అని యేసు మిమ్మల్ని చూచి చెప్పుచున్నారు. ఎటువంటి వ్యాధియైనను ఉండినను ఆయన ద్వారా మార్పుటకు అవుతుంది. మీరు చేయవలసినది ఒకటిమాత్రమే "యేసయ్య నాకు అద్భుతమును చేయును" అని విశ్వసించండి.

## భయం

"ఆదివారము సాయంకాలమున శిష్యులు యూదులకు భయపడి, తాము కూడియున్న యింటి తలుపులు మూసి




కొనియుండగా యేసు వచ్చి మధ్యను నిలిచి మీకు సమాధానము కలుగునుగాక అని వారితోచెప్పెను." (యోహాను 20:10). ఏలయనగా, వారియొక్క శాంతి ప్రభావితమయియున్నది. భయముచేత వారి శాంతి ప్రభావితమయ్యినది? వారు భయపడి యింటి తలుపులు మూసి యింటిలోపలికి ముడుచుకొనియున్నారు అని లేఖనము చెప్పుచున్నది. ఒక భయం వారియొక్క శాంతిని మార్చివేసినది. "అది మరొకరు యేసయ్యను హత్యచేసి చేసేసారు! మనల్ని కూడా హత్య చేస్తారు" అని మనుష్యులను గురించిన భయం వచ్చినది.

'ఈ యేసయ్యను నమ్మి, నావను వదిలి, కుటుంబమును వదిలి, అన్నింటిని వదిలి ఆయనను వెంబడించి వచ్చాము. ఇప్పుడు ఆయన మరణించి, సమాధి చేయబడ్డాడు, ఇక ఎలా జీవించబోవుచున్నాము? ఏమి చేసేది? ఎలా చేసేది? అనే మరణ భయము ఒక వైపు, భవిష్యత్తును గురించిన భయము మరొక వైపు. ఈ భయము చేత శిష్యుల, హృదయములో శాంతిలేకుండా కలతచెందుచున్నారు. సజీవుడైన యేసయ్య వచ్చి నిలబడి, "మీకు సమాధానము; ఎందుకు భయపడుచున్నారు? నేను సజీవుడై యున్నాను" అని చెప్పినవెంటనే భయము తొలగినది. వారి యొక్క హృదయములో శాంతి సంతోషము కలిగినది..

**ప్రియమైనవారలారా! నేడు ఏదో ఒక విషయము మిమ్మల్ని భయపెడుతూ ఉన్నది. మోసకరమైన మనుష్యులను గురించినటువంటి భయము, కొందరిలో మరణ భయము, కొందరికి భవిష్యత్తును గురించిన భయము, అవసరతలను గురించిన భయము, అప్పుల సమస్య గురించిన భయము, పరిస్థితులను గురించిన భయము. ఏదో ఒక భయము మీ యొక్క హృదయమును వాదించుచు, మీ యొక్క శాంతిని చెరుపుచున్నది? "నేను మీకు శాంతిని అనుగ్రహించుచున్నాను" అని యేసు చెప్పుచున్నారు. ఆ యొక్క శాంతి మనలోనికి వచ్చినట్లయితే మన చుట్టు ఎన్ని తుపాను గాలులు వీచినను, నావ మునిగిపోయేటువంటి పరిస్థితి కలిగినను, మన యొక్క హృదయములో ఒక శాంతి కలుగును. ఎందుకు భయపడవలెను? ఎందుకు కలత చెందవలెను? ఎందుకు అంగలార్చవలెను? యేసు మనతో ఉన్నారు కదా?**

# వీరముకలిగిన తిమోతి

భాగము-8



Hello friends, అందరు ఎలా ఉన్నారు? ఈ నెల కూడ వీరముకలిగిన తిమోతి అనే ఈ శీర్షిక ద్వారా మిమ్మల్ని కలుసుకొనుటలో సంతోషించుచున్నాను. ఏమండి, స్వతంత్ర దినోత్సవమును బాగా Celebrate చేసుకున్నారా? ఒక కాలములో ఆంగ్లేయులవద్ద బానిసగా ఉండిన మన యొక్క ఇండియా దేశము విడుదలను పొందుకొని, ఇప్పుడు అభివృద్ధి పొందుచున్న దేశముల జాబితాలో ఉండుట మనకు మిక్కిలి సంతోషకరమే కదా.

ఇదే విధముగానే పాపమునకు బానిసగా ఉండిన మనకు విడుదలను, యూద రాజా సింహపు బిడ్డ అనే ముద్రను ప్రభువు మనకు ఇచ్చియుండుట ఎంత పెద్ద సంతోషము కదా? మన దేశము యొక్క స్వతంత్రమును మాత్రమే కాదు మనకు విడుదలను అనుగ్రహించిన దేవుని మనము పండుగచేసుకొనవలెను కదా? సరే మనము మాత్రము విడుదల పొందుకొంటే చాలునా?? విడుదల అవసరమైనవారికి దానిని ప్రకటించుట మన యొక్క బాధ్యత కదా...

విశ్వాసిగా ఉండినటువంటి తిమోతి ఆత్మీయ జీవితములో కొంచెం కొంచెముగా అభివృద్ధి చెంది, శిష్యునిగా మారిన తరువాత సంఘములను నిర్వహించే బాధ్యతకలిగిన వ్యక్తిగా ఎదిగారు. ఎఫెసు సంఘములో ఒక సమస్య తలెత్తిన వెంటనే అపోస్తలుడైనటువంటి పౌలు తిమోతిని ఆ సమస్యను సరిచేయుటకు అక్కడికి పంపినదానిని మనము గడచిన నెల ప్రారంభములలో చూశాము. ఆయన తిమోతిని పంపిన తరువాత ఆయనకు ఒక కొనసాగింపు లేఖను వ్రాయుచున్నాడు.

దానినే మనము పరిశుద్ధ గ్రంథములో చదివే పౌలు తిమోతికి వ్రాసిన మొదటి పత్రిక.

అలా ఆ ఉత్తరములో ఏమి వ్రాసియున్నారు? ఎఫెసు సంఘము యొక్క అధికారిగా ఉండిన తిమోతి చేయవలసిన సంస్కరణ పనులు ఏమి? రండి చూద్దాము.

## తప్పుడు బోధనలను తొలగించే పని:

ఎఫెసు సంఘములో ఇమెనేయు, అలెక్సంద్ర వంటివారు లేచి యేసు మరియు అపోస్తలులు బోధించిన బోధనలకు పొత్తుకుదరని మోసకరమైన, వినోదమైన బోధనలను బోధిస్తు వచ్చారు. ఇందువలన సంఘములో వాగ్వాదములు కలిగినవి. కొందరియొక్క విశ్వాసము దెబ్బతినింది. వారియొక్క తప్పుడు బోధనలను ముగింపుకు తీసుకొని వచ్చుట మాత్రమే కాకుండా, విశ్వాసులు అందుకు చెవియొగ్గకుండునట్లు వారికి ఆజ్ఞాపించే పని తిమోతికి ఇవ్వబడినది.

## ప్రార్థన చేసేవారిని మేల్కొలిపే పని:

ఆ సంఘమువారు అందరు మనుష్యులకొరకు విన్నపములను, అభ్యర్థనలను చేయుటకును రోమానగరములో పాలన చేయు నాయకులకొరకును, పట్టణములో శాంతికొరకు ప్రార్థన కొరకును మేల్కొలిపే పని తిమోతికి ఇవ్వబడినది.

## పురుషులకు స్త్రీలకు సలహానందించే పని:

ఆ సంఘము యొక్క పురుషులు మరియు స్త్రీలు ఏ విధముగా నడుచుకొనవలెను అన్నదానిని వారికి సలహాలుగా ఎత్తిచూపి దాని ప్రకారముగా వారిని నడిపించుటకును తిమోతికి తలగా బాధ్యతా ఇవ్వబడినది.

## నాయకులను కూర్చొనబెట్టు పని:

ఎఫెసు సంఘమును పర్యవేక్షించుటకు, ప్రభువుకు భయపడే నిజాయితి కలిగిన గుణము కలిగిన, తమ కుటుంబములో ఆరోగ్యకరమైన సంబంధము కలిగిన ఒక చిన్న బృందమును ఎన్నుకొని వారిని సంఘముయొక్క నాయకులుగా, పర్యవేక్షకులుగా కూర్చొనబెట్టు పని ఇవ్వబడినది.

## తప్పుడు ఉపదేశమును సవరించి సత్యమును బోధించే పని:

తప్పుడు బోధనలచేత తడబడిన ఆ సంఘమువారికి విశ్వాసములో ఎదుగుటకు హేతువుగా ఆ సంఘముయొక్క నాయకునిగా నియమించబడిన సంఘమును సవరించు పనిని చేసే తిమోతి యొక్క జీవితము ఒక ఉదాహరణగా ఉంటేనే కదా వారు చెప్పే సలహాలను, తీసుకునే ప్రయాసములు ఉపయోగకరమైనదిగా ఉంటుంది. కాబట్టి పౌలు తిమోతికి ఉదాహరణగా జీవితమును 1 తిమోతి 4వ అధ్యాయములో చెప్పుచున్నారు.



వివాహము చేసుకొనకూడదు, మాంసము తినకూడదు అవి అపరిశుభ్రమైనది అని తప్పుడైన బోధనలను ఆ తప్పుడు బోధకులు బోధిస్తూ వచ్చారు. ఈ కార్యములలో  ప్రజలకు తెలివి కలుగునట్లుగా వాటిని గురించిన సత్యములో ఆ ప్రజలకు బోధించే పనిని ఇవ్వబడినది.

## వితంతువులు మరియు వృద్ధులను సంరక్షించే పని:

ఎఫెసు సంఘములో ఉండిన వితంతువులకు శ్రద్ధ చూపించుట మరియు అక్కడ ఉన్న వృద్ధులను ప్రేమతో చూసి వారిని మతించి ప్రేమించి వారిని పరామర్శించి వారికి మంచి విషయములను ఎత్తిచూపి బుద్ధిచెప్పే పనిని అప్పగించబడినది.

## నిత్య జీవము కొరకు సంఘమును సిద్ధపరచు పని:

పనివారు, విశ్వాసులైనటువంటి తమ యజమానులవద్ద ఎలా హెచ్చుదలతో నడుచుకొనవలెనని వారికి బుద్ధి చెప్పి సలహానందించే పని అప్పగించబడినది.

ఎఫెసు సంఘములో గల క్రైస్తవులు సద్గుణములోను, ధారాళ గుణములోను ఐశ్వర్యవంతులుగా ఉండుటకును వారు నిత్యజీవమును పట్టుకొనుటకు వారిని నడిపించుటకును తిమోతికి పని అప్పగించబడినది.

తిమోతికి వ్రాయబడిన మొదటి పత్రిక ఒక పరిశుద్ధ సంఘపు దర్శనమును గురించి చెప్పే పత్రిక అవుతుంది. ఒక పరిశుద్ధ సంఘము ఎలా ఉండవలెను, అందులో గల విశ్వాసులైనటువంటి పురుషులు, స్త్రీలు, వృద్ధులు, వితంతువులు, యజమానులు, పనివారును, పర్యవేక్షకులు ఎలా నడుచుకొనవలెను అని చెప్పే ఒక సంపూర్తియైన పరిశుద్ధ సంఘపు దర్శనమును అది వివరించుచున్నది. ఆ పరిశుద్ధ సంఘముయొక్క దర్శనమును నెరవేర్చుటకు తిమోతి పంపబడ్డారు. ఆలోచన చెప్పుటకును, బుద్ధి చెప్పుటకును, తప్పుడు ఉపదేశములను సవరించి సత్యమును బోధించుటకును అతనికి ఇవ్వబడిన ఈ పనిలో ఆయన ఎదుర్కొనిన ప్రజలు బహుముఖులుగ ఉండియుండవచ్చును. ఆయనకన్నా వయస్సులో చిన్నవారు, వయస్సులో పెద్దవారు, అనుభవజ్ఞులు, సామర్థ్యముకలిగినవారు అని వైవిధ్యమైన ప్రజలను ఆయన కలుసుకొని యుండవచ్చును. కాని వారి వద్ద ఓపికతో నడుచుకొని తనకు ఇవ్వబడిన ఇంత పెద్ద పరిశుద్ధ సంఘపు దర్శనమును సామర్థ్యముతో యేసు క్రీస్తుయొక్క కృపతో నెరవేర్చారు తిమోతి.

**నేటికి యవ్వనస్థులైన మనకు పరిశుద్ధ సంఘపు దర్శనమును నెరవేర్చుటకొరకైన ఇటువంటి పని ఇవ్వబడినది. ఆ పనిని మనము తిమోతి వలె సాక్ష్యముతోను, నిజాయితితోను చేయుటకు మనలను అప్పగించుకొంటామా? ప్రభువు దానికి మనకు కృపను అనుగ్రహించునుగాక.**

(వీర శకము కొనసాగును).



# చింతించే దేవుడు

**నేడు మనము జీవించే ఈ కాలములో స్వంత కుటుంబికులనో ఒకరినిఒకరు కలుసుకొనుటకో, పలకరించుకొనుటకో సమయము లేకుండా పరుగెత్తుచున్నాము. చాలా మంది తల్లిదండ్రులు చింతించకుండా చేయివదిలివేయబడిన పరిస్థితిలో వృద్ధాశ్రమములలోను, పిల్లలయొక్క ఆదరణలేకుండా అనాథ శరణాళయములలోను ఉండుటను చూడగలము. ఇలా ప్రపంచ మనుష్యుల ద్వారా చేయివిడువబడినవారిని పలకరించుటకో, ప్రేమ చూపించుటకో ఎవ్వరు లేరు అన్నదే నిజము. మనము ప్రేమించే మనుష్యులు మనలను గురించి మనము చింతించకుండ ఉండవచ్చును, కాని మన గురించి చింతించే దేవుడు ఒకరు ఉన్నారు; ఆయన మనయొక్క అన్ని విషయములను విచారించి సమాధానమిచ్చును.**

నేడు మనము జీవించే ఈ కాలములో స్వంత కుటుంబికులనో ఒకరినిఒకరు కలుసుకొనుటకో, పలకరించుకొనుటకో సమయము లేకుండా పరుగెత్తుచున్నాము. చాలా మంది తల్లిదండ్రులు చింతించకుండా చేయివదిలివేయబడిన పరిస్థితిలో వృద్ధాశ్రమములలోను, పిల్లలయొక్క ఆదరణలేకుండా అనాథ శరణాళయములలోను ఉండుటను చూడగలము. ఇలా ప్రపంచ మనుష్యుల ద్వారా చేయివిడు వబడినవారిని పలకరించుటకో, ప్రేమ చూపించుటకో ఎవ్వరు లేరు అన్నదే నిజము. మనము ప్రేమించే మనుష్యులు మనలను గురించి మనము చింతించకుండ ఉండవచ్చును, కాని మన గురించి చింతించే దేవుడు ఒకరు ఉన్నారు; ఆయన మనయొక్క అన్ని విషయములను విచారించి సమాధానమిచ్చును.



బేతెస్ధ కోనేరు దగ్గర వ్యాధిగ్రస్థుడొకడుండెను ఆ మనుష్యుడు తన యొక్క బంధువుల ద్వారా, యింటివారి ద్వారా, స్నేహితుల ద్వారా చేయివిడువబడి నిస్సహాయ స్థితిలో పలకరించేవారులేకుండా ఉండెను. ఒక సంవత్సరము రెండు సంవత్సరములు కాదు, దాదాపుగా 38 సంవత్సరములు అతని మీద కనికరము చూపుటకో, విచారించుటకో మనుష్యులు లేక ప్రేమ లేక పరితపించాడు. అందరి ద్వారాను చేయివిడువబడిన పరిస్థితిలో ఉండిన అతనిని, యేసు చూచి, అతడు బహు కాలముగా వ్యాధిగ్రస్థుడని ఎరిగి, అతనిని చూచి:

"స్వస్థపడ గోరుచున్నావా అని వాని నడుగగా" అని అడిగారు (యోహాను 5:6). అతడు యేసయ్యను వెదకకుండా ఉండిననుకూడ, యేసు అతనివద్దకు వెళ్లి, అతనిని పలకరించి అతనియొక్క పాపములను క్షమించి, అతని యొక్క వ్యాధియొక్క బంధకమును మార్చెను. పలకరించుటకు మనుష్యులు లేక చేయివిడువబడిన పరిస్థితిలోనుండిన అతనిని యేసు చూచి యేసు వెదకి వెళ్లి అతనియొక్క పరిస్థితిని మార్చినట్లుగానే, "నన్ను

గురించి విచారించి, ప్రేమ చూపించుటకు ఎవ్వరు లేరే" అని ఆలోచిస్తుండే, మిమ్మల్ని ప్రభువు విచారించి పరిస్థితిని మార్చును.

అబ్రాహాము ఒక రోజు తన బానిస స్త్రీ అయినటువంటి హాగరును పిలిచి, కొంచెము రొట్టె, నీరు ఇచ్చి ఆమెని తన కుమారుని తన యింటినుంచి బయటికిపంపివేసెను. అనుకోని సమయములో అబ్రాహాము తీసుకొన్న ఈ నిర్ణయము హాగరు యొక్క మనస్సులో అనేక ప్రశ్నలను లేవనెత్తియుండవచ్చును. తనను బిడ్డను ప్రేమించినవారు అకస్మాత్తుగా చేయివదిలివేసారే, తరువాత ఏమి చేసేది అని తెలియకుండా, బెయేర్షెబా అరణ్యములో అటు ఇటు తిరుగుచుండెను. హాగరు కొరకు అబ్రాహాము వద్ద వ్యాజ్యమాడుటకును విచారించి ప్రేమ చూపించుటకును ఏ మనుష్యుడును ముందుకు రాలేదు. తాను నమ్ముకొనియున్న మనుష్యుల ద్వారా చేయివిడువబడి దిక్కులేని పరిస్థితిలో అరణ్యములో అటు ఇటు తిరుగుచుండిన హాగరును ప్రభువు పిలిచి, "హాగరూ నీకేమివచ్చినది? భయపడకుము; ఆ చిన్నవాడున్న చోట దేవుడు వాని స్వరము వినియున్నాడు; నీవు లేచి ఆ చిన్నవాని లేవనెత్తి నీ చేత పట్టుకొనుము; వానిని గొప్ప జనముగా చేసెదనని ఆమెతో అనెను." (ఆదికాండము. 21:17,18). ఇలా స్వంత కుటుంబికులచేత చేయివిడువబడి తనకు సహాయము చేయుటకు ఎవ్వరు లేరే అని, తన బిడ్డయొక్క భవిష్యత్తును గురించి భారముతో ఉండిన హాగరును ప్రభువు ప్రేమతో విచారించి, ఆమె యొక్క పరిస్థితిని మార్చారు. మన చుట్టూ ఉండే మనుష్యులు మనలను వదిలి వెళ్లిపోవచ్చును, చేయివిడువవచ్చును. కాని "మిమ్మును అనాథలనుగా విడువను, మీ యొద్దకువత్తును." (యోహాను 14:18) అని చెప్పిన యేసు ఎల్లప్పుడు మనలను చేయివిడువడు. అందరు ఉండి సహాయము చేయుటకు ఎవ్వరు లేరు అనే వేదనతో ఉన్నారా? మిమ్మల్ని విచారించి సహాయము చేయుటకు యేసు ఉన్నారు, దేనికి చింతించకండి.

ఒక సారి మూగ ఆత్మ పట్టిన ఒక కుమారుడిని, తండ్రిగారు యేసయ్య వద్దకు తీసుకొని వచ్చారు. అతను యేసయ్య వద్ద వచ్చినవెంటనే ఆ దురాత్మ అతనిని అల్లాడించి క్రింద పడద్రోసినది. దీనిని చూచిన యేసు, "అప్పుడాయన ఇది వీనికి సంభవించి యెంతకాలమైనదని వాని తండ్రి నడుగగా అతడు బాల్యమునుండియే;" (మార్కు 9:21) అని అడిగి తెలుసుకొని ఆ యవ్వనస్థునిలోనుండిన దురాత్మను పారద్రోలినది మాత్రమే కాకుండా అతని చెవ్వులు తెరచునట్లుగాను, బంధింపబడిన యవ్వనస్థుని నాలుక మాట్లాడునట్లుగాను చేసెను. మనస్సులోను మనుష్యులద్వారాను చేయివిడువబడిన ప్రజలను యేసు విచారించి వారు జీవితములో అద్భుతములను చేసెను.



దేవుడు మన గురించి చింతించువాడై నందువలన మన యొక్క చింతలనన్నిటిని ఆయన అంగీకరించును. మన యొక్క విశ్వాసమును, నమ్మకమును ఆయన మీద ఉంచి, ఆయననే పట్టుకొన్నట్లయితే ఖచ్చితముగా ఆయన మనలను చేయి విడువడు. మనకు సంభవించు శ్రమలు ఏదీకూడను, మన యొక్క స్నేహితులకో, బంధువులకో తెలియకుండా ఉండవచ్చును. కాని యేసు మన యొక్క శ్రమలను ఆయన శ్రమగా అంగీకరించి అక్కరతో మనకు సహాయము చేయును.

నేడు ప్రియమైన యవ్వనస్థులారా, ప్రభువు మిమ్మల్ని విచారించుట మాత్రమే కాకుండా మీకు సహాయము చేయుటకును సిద్ధముగా ఉన్నారు అన్నది మరచి పోకండి. లేఖనము చెప్పుచున్నట్లుగా, "ఆయన మిమ్మునుగూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయనమీద వేయుడి" (1 పేతురు 5:7), భవిష్యత్తును గురించిన భయం, వ్యాధి, బలహీనత, పాపపు బానిసత్వము ఏదైనను ఆయన మిమ్మల్ని విడిపించి, మీ యొక్క భారములను అన్నింటిని మోసి మిమ్మల్ని తలయెత్తి నడువజేయును!

# NISUIN BERIYTH

(వివాహ నిబంధన)

**భాగం – 8**

యవ్వన సహోదర కనుపాపలకు నాయొక్క ప్రియమైన శుభములు. వివాహ నిబందన అనే ఈ శీర్షిక ద్వారా గడచిన 7 నెలలుగా వివాహము కొరకు సిద్ధపడే యవ్వనస్థులకొరకైన పలు సలహాలను పొందుకొనుచున్నాను. ఈ నెల కూడ “వివాహము కొరకు వేచియుండువారు ఖచ్చితముగా చేయకూడనివాటిని” గురించి ఈ శీర్షికలో చూద్దాము.



## వివాహములో స్వార్థము

అనేక యవ్వన పిల్లలు తమ యొక్క సంతోషమును మాత్రము పెద్దదిచేసి, తమకొరకే జీవిత భాగస్వామిని ఎన్నుకొని పుట్టిన యింటిని వదిలి బయటికి వచ్చుచున్నారు. ఇందు నిమిత్తము ఇక మీదట మరలా తెచ్చుకొలేని కుటుంబ సంతోషము ఐక్యత, మంచిపేరు వంటి అనేక విషయములను కోల్పోవుట సంభవించుచున్నది.

మా ఇంటివద్ద నివసించిన ఒక కుటుంబీకులకు ముగ్గురు ఆడ పిల్లలు, తండ్రిగారు ఒక ఆఫీసులో ప్యూనుగా పనిచేస్తూ వచ్చారు. తల్లిగారు బట్టలు కుడుతూ, అందులో వచ్చే తక్కువ ఆదాయములో ముగ్గురు పిల్లలను పెంచి, చదివించారు. పెద్ద కుమార్తె కళాశాల చదువు ముగించి, మంచి ఉద్యోగము చూసి, కుటుంబ బాధ్యతను పంచుకొనును అని తలంచి తమ కష్టములను చెప్పకుండా చదివించారు. కాని ఆ పెద్ద కుమార్తె తన యొక్క కుటుంబ పరిస్థితినో తండ్రియొక్క భారమును గురించి కొంచెము కూడ ఆలోచించ కుండ, తన గురించి ఎవ్వరు చింతపడవలసిన అవసరము లేదని ఒక పేపరులో వ్రాసియుంచి ఒక వ్యక్తితో వెళ్లిపోయెను. మొత్తము కుటుంబము దిగ్భ్రాంతికి గురయినది. దాదాపుగా మూడు నెలలుగా ఆ యింటిలోనుంచి రాత్రంతా ఏడ్చే శబ్దము వినిపిస్తూనే ఉండేది. ఆ యిల్లే నరకమయినది.

కొన్ని సంవత్సరములకు తరువాత, ఇంకొక కుమార్తెకు వివాహము ఏర్పాటు చేసినప్పుడు ఆ పెళ్ళికొడుకు యింటివారు, “మాకు మీ అమ్మాయి నచ్చినది; కాని మీ పెద్ద కుమార్తె పారిపోయినట్లుగా విన్నాము, మాకు ఈ కుటుంబములో అమ్మాయి వద్దు” అని చెప్పారు. తల్లి, తండ్రి ఇద్దరు కుమార్తెలు పడిన వేదన, చిందించిన కన్నీరుకు హద్దే లేదు.

పిల్లలార, ఈ యవ్వన కుమార్తె తన బుద్ధిలేని తనముతో తనను కనిన తల్లిని తండ్రిని జీవితకాలమంత నింద అవమానముతో అణువణువుగా చచ్చిపోవునట్లుగా చేసి,



తన యొక్క తోబుట్టువులయొక్క మంచి జీవితమును ప్రశ్నార్థకముగా మార్చివేసి మంచి జీవితము జీవించుటకు అవుతుందా? ఇటువంటి ఒక జీవితము అవసరమా? మీరే చెప్పండి.

“మేలుకు ప్రతిగా కీడు చేయువాని యింటనుండి కీడు తొలగిపోదు.” (సామెతలు 17:13) అని పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నది. కన్నవారు చేసిన మంచివాటినన్నింటిని లెక్కచేయకుండా కీడు చేసే ఇటువంటి వివాహములో ‘స్వార్థము’ ఉండవచ్చును ‘మంచి’ ఎల్లప్పుడు ఉండదు.

## సహజీవనం (Living together)

సహజీవనం (లివింగ్ టుగెథర్) అనేది వివాహము కాని వ్యతిరేక లింగముతో ఇద్దరు దంపతుల వలె సహజీవనం చేసే ఒక మనుష్య ఏర్పాటగును. వివాహము అనేది ఎల్ల, కాలములలోను పగులగొట్టలేని ధృఢమైన బంధమగును. అందుకు పూర్తిగా వ్యతిరేకముగ ఏ సమయములోనైనను తెంపుకొనవచ్చును అనే ఉద్దేశముతో పాశ్చాత్య దేశములలో సాంప్రదాయముగా ‘డేటింగ్’ అనే పద్ధతిని పరిచయమయి వ్యాపిస్తున్నది. ఒకే చోట ఉద్యోగము చేసేవారు ఆఫీసు లబ్ధికొరకు, వసతికొరకు, డబ్బును ఆదా చేయుటకొరకు అని చెప్పి ఒకటిగా కలిసి జీవిస్తున్నారు. ఈ మానవుని ఏర్పాటు వ్యభిచారము అనే పాపమునకే మార్గమును తెరుస్తున్నది. దేవుడు ఏర్పరచిన ‘వివాహ నిబంధన’కు ఇది పూర్తిగా వ్యతిరేకమైనది. ఆకాశమును భూమిని దాని సమస్తమును సృజించిన దేవుని యొక్క ఆజ్ఞను మీరు ఒక మనుష్యుడు జీవించుటకు ప్రయత్నించునప్పుడు వానిని కాపాడుటకు ఎవరి వలన అవుతుంది?

**ఉద్యోగమును వెదకి వేరొక రాష్ట్రమునకు విదేశములకు వెళ్లే యవ్వన పిల్లలారా, హెచ్చరికతో ఉండెదరుగాక!**

వివాహ వయస్సులో చేయకూడని ఇంకొక విషయములతో NISUIN BERIYTH ప్రారంభమగును.


యేసు విడిపించుచున్నాడు
JESUS REDEEMS MINISTRIES

# ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!

**చిత్తూరులో**
D.No. 2-1016, Ist Floor,
Kamlambal Street,
Readspet,
Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
**Ph: 94877 34603.**

**హైదరాబాద్ లో**
No. 6-3-1090/C/4,
Rajbhavan Road,
Somajiguda,
Hyderabad - 500 082.
**Ph: 040-4202 4222 / 81060 72222 / 73309 72020**

**తిరుపతి లో**
D.No- 19/8/112/5, 3rd Floor,
Celect mobile shop building,
Opposite to 'Unlimited' showroom,
Hathiramji Colony,
Tirupathi – 517501
**Ph: 94889 38305**

**సికింద్రాబాదులో**
2nd Floor, Kiran Arcade,
100, S. D. Road,
Opp: Minarva Complex,
Secunderabad - 500 003,
Telangana State.
9177835305

**Timing: 9:00 A.M. to 7:00 P.M.**

దేశం కొరకు ప్రార్థన చేయండి,
అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.



మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు,
**సహో. మోహన్ సి లాజరస్**

# నాకు సాధ్యమే ప్రతిదీ సాధ్యమే!





యువ్వన సాధకులకు నా యొక్క ప్రియమైన శుభాకాంక్షలు! మన యొక్క లక్ష్యమును అందుకొనుటకు మనకు ధనమో, మనకు మనుష్యులు అవసరము లేదు. కాని "నాకు అన్ని సాధ్యమే" అనే పట్టువదలతో ఆత్మవిశ్వాసము, ధృఢ మనస్సు ఉండినట్లయితే మన యొక్క లక్ష్యమును సులభముగా చేరుకోగలము. నాకు సాధ్యము అని నమ్మి విజయమును పొందిన యువ్వన సాధకులయొక్క జీవిత ప్రయాణము మీకొరకు!

చెన్నై పట్టణములో పేద కుటుంబములో ట్రాక్టర్ డ్రైవరు యొక్క కుమారునిగా జన్మించిన వారే ఆనంద్ మేగలింగం. దీన కుటుంబములో జన్మించినను, ఆనంద్ పెద్ద కలలను కన్నాడు. పాఠశాల చదువును ముగించి కళాశాలలో Electrical and Electronic Engineering ఎన్నుకొని చదువుకొనుటకు ప్రారంభించినవారు మొదటి సెమిస్టరులో అన్ని పాఠములలోను ఓటమిని చూశారు. ఇందువలన కళాశాలలో నుంచి తొలగించబడ్డారు. రెండు సంవత్సరములు వ్యర్థమై పోయినది. అయినను క్రీడలో ఆయన కలిగియున్న ఆసక్తి మరియు సామర్థ్యముచేత ఒక ప్రైవేటు కళాశాలలో sports quotaలో స్థలము లభించింది. Aeronautical ఇంజనీరింగ్ చదువును ఎంపిక చేసి చదువుటకు ప్రారంభించారు.

ఆనంద్ చదువుచున్నప్పుడే గ్లైడర్, పేపర్ ప్లైన్ వంటి వాటిని తయారు చేసి పలు పోటీలలో విజయమును పొందుకొన్నారు. అందులో లభించిన ధనము, బహుమతులతో ఇంకా కొన్ని projectలను చేశారు. ఇలా ఆయన 500కు పైబడిన ధృవీకరణపత్రములను పొందుకొనియున్నారు. APJ అబ్దుల్ కలాం అంతర్జాతీయ స్థాయినుంచి యువ్వన శాస్త్రవేత్తల కొరకైన బిరుదును పుదుచ్చేరి ముఖ్యమంత్రి వద్దనుండిక పొందుకొనియున్నారు.

ఆనంద్ తనయొక్క B.Tech Aeronautical ఇంజనీరింగ్ చదువును 9.8 CGPA తో ముగించిన తరువాత. Anti-drone సాంకేతికతలో MS చదువును చదివారు. ఈ కాలక్రమములో, ఆయన పెద్ద సవాళ్లను ఎదుర్కొన్నారు. ధృఢమైన మనస్సుతో ఆనంద్ తనయొక్క తండ్రితో కలిసి, 2021వ సంవత్సరము డిసెంబరు నెలలో స్పేస్ జోన్ ఇండియాను (Space Zone India) స్థాపించారు.

రాకెట్ అభివృద్ధి, అభ్యాసము మరియు అభివృద్ధి (Rockets development, and learning and development) అని రెండు భాగములను కేంద్రముగా చేసుకొని ఈ సంస్థ పనిచేయుటకు ప్రారంభించినది. అంతరిక్ష సాంకేతికను మెరుగుపరచడం, మరియు విద్యార్థులకు విద్యచేత కలిగే ఆధిక్యతను తెలియజేయుటే ఈ సంస్థయొక్క ముఖ్యమైన ఉద్దేశముగా ఉండినది. రామేశ్వరములో నుండి 2022-వ సంవత్సరములో 100 కృత్రిమ గ్రహాలు ప్రయోగించినందుకు Space Zone India ప్రధమమంత్రి ద్వారా ప్రశంసించబడింది. 2023వ సంవత్సరము ఇండియా యొక్క మొదటి Hybrid Rocketను చెన్నైనుంచి విజయవంతముగా అంతరిక్షములో పంపించింది.

ప్రస్తుతం Space zone India, విమానము మరియు రాకెట్ సాంకేతికతలో క్రొత్త పట్టభద్రులు (freshers) మరియు Ph.D పొందినవంటివారు 28 మంది సభ్యులు కలిగిన అనుభవము కలిగిన బృందమును కలిగినది. సంస్థ R&D, ర్యాకెట్ ఉత్పత్తి మరియు పరీక్ష కొరకు ప్రత్యేక విభాగాలు కలిగిన అత్యంత నవీన వసతులతో పనిచేయుచున్నది.

**దీనిని చదివే యువ్వనస్థులారా, ఆనంద్ యొక్క ప్రయాణం సవాళ్ళు లేకుండా లేదు. చదువులో శ్రమలను ఎదుర్కొనుటనుంచి పలు ఆటంకములను దాటుకొని వచ్చియున్నారు. లక్ష్యమును చేరుకొనుటకు పట్టువదలని తత్త్వము మిక్కిలి అవసరము. నాకు సాధ్యపడదు అని మీరు నమ్మినట్లయితే మీ ద్వారా ఏమి సాధించుటకు సాధ్యపడదు. 'నాకు సాధ్యపడుతుంది' అని నమ్మండి, అప్పుడు ఆకాశము మాత్రము కాదు, అంతరిక్షము కూడ మీకు వశమవుతుంది...!!**

# భావాలు?



# గందరగోళం

మనము జీవించే అతివేగ, సమాచార సాంకేతిక technology ప్రపంచములో, ప్రత్యేకముగా యవ్వనస్థులకు గందరగోళము ఒక సాధారణ విషయమవుతుంది. ఉద్యోగమును ఎంపిక చేసినట్లయితే, సంబంధములను నిర్వర్తించడము లేదా ఒకరిని అర్థం చేసుకొనుటలో గందరగోళము ఎక్కువగా ఉండును. గందరగోళము యొక్క కారణములు మరియు పర్యవసానములు తెలుసుకొని, దానిని అధిగమించుటకు ఆచరణాత్మక మరియు లేఖన సూచనలను అందించుటయే ఈ యొక్క శీర్షిక యొక్క ఉద్దేశమగును.

## గందరగోళముయొక్క కారణములు:

**భారీ సమాచారములు:** అంతర్జాలము మరియు సామాజిక మాధ్యమాలలో వచ్చే సమాచారములలో నిజము ఏది అబద్ధము ఏది అని విభజించి ఎరుగుటలో గందరగోళము ఏర్పడుచున్నది.

**భారీ సమాచారములు:** సరైన మార్గదర్శి లేనందువల్లన ముఖ్యమైన నిర్ణయములను తీసుకొనుటలో గందరగోళము.

**జీవన మార్పులు:** కళాశాల, ఉద్యోగము అని స్థలము మారునప్పుడు గందరగోళమును కలిగించును.

**ఆత్మీయ సందేహం:** విశ్వాసము మరియు దేవుని ప్రణాళికను గురించి మనస్సులో సందేహములు మనస్సులో రేకెత్తినప్పుడు ఆత్మీయ గందరగోళము కలుగును.

## గందరగోళము యొక్క పరిణామాలు:

**అనిశ్చితి:** సరైన నిర్ణయము తీసుకొనకుండా అడ్డగించును, పలు అవకాశములను కోల్పోవుటకు కారణమగును.

**ఆందోళన మరియు ఒత్తిడి:** నిరంతరము అనిశ్చితి ఆందోళన మరియు మానసిక ఒత్తిడి కలుగుతుంది.



**అసమర్థత:** విద్య మరియు ఉద్యోగ విషయములలో శ్రద్ధ చూపుటకు కుదరదు.

**సంబంధాలలో ప్రభావము:** అపార్థము చేసుకొనుట వలన సంబంధములు దుష్ప్రభావమునకు లోనగును.

**ఆధ్యాత్మిక క్షీణత:** సందేహము మరియు గందరగోళము ఆత్మీయ ఎదుగుదలను. ప్రభువుతో కూడిన సంబంధములను అడ్డగించును.

## గందరగోళమును నియంత్రించుట ఎలా?

**సలహాలను పొందుకొనండి:** నమ్మకమైన మార్గదర్శకులు, బోధకులు లేదా ఆలోచనకర్తల వద్ద మాట్లాడండి.

**ప్రార్థన:** ప్రభువు వద్ద మానసిక తెలివిని మార్గదర్శకమును అడగండి.

**సమాచార స్థాయిని నియంత్రించండి:** సామాజిక మాధ్యమాలలోనుండి విరామము తీసుకొనండి.

**ప్రాధాన్యతలను ఏర్పరచండి:** మీకు చాలా ప్రాముఖ్యమైనవాటిలో ఆసక్తి చూపించండి.

**లేఖన వాక్యములలో నిలిచియుండండి:** ప్రభువు తన యొక్క వాక్యముచొప్పున మీతో కలిగించుకొనుటకును మానసిక సామర్థ్యము కలుగును.

## గందరగోళమును అధిగమించుటకు కొన్ని లేఖన వాక్యములు:

- మనము స్వంతముగా కార్యములను చేయుటకు ప్రయత్నించునప్పుడు గందరగోళములు కలుగును. కాబట్టి ప్రభువు యొక్క మార్గదర్శకమునకు మనలను అప్పగించుకొనునప్పుడు ఆయన మనయొక్క మార్గములను సరాళముచేయును (సామెతలు. 3:5-6).
- స్తోత్రముతో కూడిన ప్రార్థనను మ్రొక్కుబడి గందరగోళములో సమాధానమును తీసుకొనివచ్చును (ఫిలిప్పీ. 4:6-7).
- ఏమి చేసేది ఏమి నిర్ణయము తీసుకొనేది అని తొట్రపడే సమయములో ఆయన పాదములవద్ద కూర్చొనునప్పుడు ఆయన యొక్క మృదువైన స్వరము మన చెవ్వులలో వినిపించును (యెషయ్యా. 30:21).

**ప్రియమైన యవ్వనస్థులారా! గందరగోళము అనునది జీవిత ప్రయాణములో సాధారణ ఒక భాగమవుతుంది. మనము మనయొక్క ప్రశ్నలను, సందేహములను ఆయన వద్ద అడుగునప్పుడు, ఆయన మనకు సూచనను ఇచ్చి, మన యొక్క గందరగోళములనన్నింటికి జవాబునిచ్చి, మనలను నడిపించును!**



# రైలు ప్రయాణం

## భాగం - 5






**ఆండ్రు వర్షములో తడిసినవిధముగా రైలులో ఎక్కుచున్నాడు. Bagలో గల ల్యాప్‌టాప్ మరియు మరికొన్ని వస్తువులు వర్షములో తడిసియున్నదా అని చూస్తూనే, ఇరుకుగా కూర్చొన్నాడు...**

**విక్కి:** ఏమిట్రా... వర్షములో ఎక్కువ తడిసినట్లున్నావు... అని విచారిస్తూనే ఆండ్రుయొక్క Bagను సర్దుటకు సహాయము చేస్తాడు.

**ఆండ్రు:** ఎప్పుడు వర్షము కురుస్తుంది? ఎప్పుడు ఎండ కాస్తుంది అని లెక్కవేయలేక పోతున్నామురా?

**విక్కి:** ఇలాగే కొన్ని నెలలుగా climate ఉంటున్నది. అందువలన నేను ఎల్లప్పుడు Bagలో గొడుగు లేదంటే rain coat ఉంచుకొనియుంటాను.

**ఆండ్రు:** ఇది కూడ పరవాల్లేదు... దక్షిణ భారతదేశములో ఒక వైపు నీటి కరువు మరియు సాధారణ కరువు, మరోవైపు తుపాను, వర్షము మరో వైపు వరద అని పెద్ద ప్రభావము చూపిస్తున్నది. దీనికంతా కారణం ఎల్‌నినో (El-nino) అంతే...


**విక్కి:** El-Ninoనా? అంటే ఏమిటి?


**ఆండ్రు:** రేయ్... వేడిగా టీ వస్తుంది... దాని గురించి మాట్లాడేదానికి ముందు... రెండు టీ తీసుకో! ఈ climateకి సూపరుగా ఉంటుంది.

**ఆండ్రు:** పసిఫిక్ మహాసముద్రములో ఎల్లప్పుడు ఒక గాలి (Trade Winds) వీస్తూనే ఉంటుంది. ఈ గాలి పసిఫిక్ సముద్రమును ఒక వైపు వేడిగాను, మరోవైపు చల్లగాను ఉంచుకొనియుండును. ఈ గాలే అమెరికా మరియు దక్షిణా ఆసియా దేశములలో కాలస్థితిని నిర్దేశించును.

**విక్కి:** హమ్.... సరి ఇందులో ఏమి సమస్య?

**ఆండ్రు:** ఈ గాలియొక్క (Trade Winds) వేగము తగ్గినట్లయితేనే, గాలి వీచుట నిలిచిపోయినట్లయితేనే, పసిఫిక్ సముద్రము మొత్తము వేడిగా మారి కరువు, భూమి






ఉష్ణోగ్రత హెచ్చుదల, వర్షము వరద వంటి ప్రభావములను కలిగించును. ఈ ఎల్‌నినో సరాసరిగా 2 మొదలుకొని 7 సంవత్సరముల మధ్యలో వస్తుంది.

**విక్కి:** అయితే ఈ సంవత్సరము ఎల్‌నినో సంవత్సరమా?

**ఆంధ్ర:** అవును, అయితే ఇందుకు ముందుకు వచ్చిన ఎల్‌నినో సంవత్సరములకన్నా ఈ సంవత్సరము ప్రభావము, తాకిడి తక్కువగానే ఉంటుంది. అని శాస్త్రవేత్తలు చెప్పుచున్నారు. కాని ఇండియాకు సంబంధించినంతవరకు ఎల్‌నినో సంవత్సరములలో సీసనల్ వర్షము తగ్గి, నీటి కరువు కలుగును.

**విక్కి:** ఈ సంవత్సరము ఢిల్లీలో నీటి కరువు ఎక్కువయి ప్రజలు, వీధులలో నీటి కొరకు వరుసలో నిలబడిన దృశ్యములను చూశామే...

**ఆంధ్ర:** అవును, 1997-98 సంవత్సరములలో ఈ ఎల్‌నినో యొక్క తాకిడి ప్రపంచం అంతట గల అన్ని ఖండములలో తెలిసినది. తుఫాను, ఉష్ణోగ్రత, వరద, కరువు, నీటి కొరత, అడవిలో అగ్ని అని పలు రకాలైన ప్రభావములను ఇది కలిగించినది. దీనిని గురించిన వీడియోను నేను చూశాను.. నీకు వాట్సప్ లో పంపిస్తాను, నీవు కూడ చూడు...

**విక్కి:** హమ్... (నిట్టూర్పు విడిచి), ప్రతి నిమిషము మన చుట్టూ ఆపదలు ఉంటూనే ఉంటున్నది... ఒకటి పోతే ఇంకొకటి వస్తున్నది ఎక్కువ భయముగా ఉన్నది.

**ఆంధ్ర:** ఈ ప్రపంచములో ఆపదలు ఉంటుడ నిజమే... కాని ఆపదలనుంచి నన్ను, నిన్ను కాపాడుటకు యేసు ఉన్నారు... అందువలన నాకు భయములేదు విక్కి.

**విక్కి** (నిర్లక్ష్యముగా): సరి... సరి... నువ్వు బాగా Prayer చేస్తావే... నాకు కుడ చేర్చి Prayer చేయి... నీ యేసు నన్ను కాపాడుతారా అని చూస్తాము.

**ఆంధ్ర:** ఖచ్చితముగా కాపాడుతారు ! నీవు కూడ దానిని చూడ బోవుచున్నావు అని చెప్పి, తాను దిగే స్థలము వచ్చిన వెంటనే, దిగి వెళ్లాడు.

వీరిరువురి యొక్క సంభాషణన కొనసాగును...

In Andhra Pradesh
MOUNT SINAI 2024
October 31
Thursday (Diwali Holiday)
9:00 A.M. to 4:00 P.M.
చిత్తూరులో ..

సహో. రాజేంద్రన్
St.Lukes Telugu church
పారిష్ హాల్, చిత్తూరు
సంప్రదించాల్సిన నెంబరు: 9487734603
తిరుపతిలో...

సహో. విజయ్ కుమార్
ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము,
స్థలము :సెలెక్ట్ మొబైల్స్ బిల్డింగ్,
3వ అంతస్తు,
అన్నమయ్య సర్కిల్ దగ్గర, తిరుపతి
సంప్రదించాల్సిన నెంబరు: 9488938305

# ప్రార్థించే హస్తముతో



## ఉష్ణోగ్రత తాకిడి

ఈ నెల మార్చి నెల మొదలుకొని జూన్ 30వ తేదీ వరకు ఇండియలో 61.9 కోట్లమంది ప్రజలు ఎండ తాకిడివలన ప్రభావితమయ్యియున్నారు. ప్రపంచ ప్రజల శాతములో 60%కి ఎక్కువైనవారు ఎక్కువ వేడి తాకిడిని అనుభవించియున్నారు. జూన్ నెల వరకు 110 మంది వేడి తాకిడిలో ఉండియున్నారు. ఉత్తరాది రాష్ట్రాలలో ఎన్నడు లేని విధముగా, ఈ సంవత్సరము ఎండ తాకిడి తీవ్రముగా ఉన్నది. ప్రత్యేకముగా ఢిల్లీలో ఎండ తాకిడి యొక్క ప్రభావము ఎక్కువగా ఉండినది. ఎండ తాకిడి వలన నీరు, విద్యుత్తు అందలేని పరిస్థితి కలిగినది.




## ప్రార్థన విన్నప్పములు:

1) ఎక్కువగుచున్న ఉష్ణోగ్రత తాకిడి తగ్గి, దేశము సాధారణ స్థితికి మరలునట్లు ప్రార్థించుదాం.

2) ఉష్ణోగ్రత తాకిడి వలన మరణములు జరుగకుండా ఆటంకపరచబడునట్లు ప్రార్థించుదాం.

3) ఉత్తరాధి రాష్ట్రాలలో ఉష్ణోగ్రత తాకిడి వలన తమ వ్యాపారములను కోల్పోయి తపించువారికి ఇంకొక వృత్తులు కలుగునట్లు ప్రార్థించుదాం.

4) విద్యుత్తు మరియు నీటి అవసరతలను నివృత్తి చేయుటకు, ప్రభుత్వమునకు జ్ఞానము కలుగునట్లు ప్రార్థించుదాం.

## పోషకాహార లేమి

అంతర్జాతీయ స్థాయిలో 18 కోట్ల 10 లక్షలమంది పిల్లలకు సరైన పోషకాహారము లేనందువలన, వారి యొక్క, ఎత్తు మరియు శరీరము వంటి మొత్తము ఎదుగుల ప్రభావితమయ్యియున్నది. ప్రభావితమయిన పిల్లలలో 65% శాతం మంది ఇండియా, ఆఫనిస్తాన్ వంటి దేశములకు చెందినవారు. దక్షిణాసియా దేశములలో మాత్రము 6 కోట్ల 40 లక్షల మంది పిల్లలు పోషకాహారము లేక జీవించుచున్నారు. ఈ జాబితాలో సోమాలియా దేశము ప్రథమ స్థానములో ఉన్నది.



## ప్రార్థన విన్నపములు

1) పిల్లలకు పోషకాహారము కలిగిన ఆహారములు అందించబడి శారీరక ఎదుగుదలలో ఎటువంటి లోపములు లేకుండా ఆటంకపరచబడునట్లు ప్రార్థించుదాం.
2) ప్రభావితమైన పిల్లలలో సరైన చికిత్సలు అందించబడునట్లును ఆ పిల్లలు చక్కగా ఎదుగునట్లును ప్రార్థించుదాం.
3) పోషకాహారము లేకుండా పరితపించే దేశములకు మిగతా దేశములు ఆహారమునందించి, వారి యొక్క అవసరతలను నివృత్తి చేయునట్లును నియంత్రించునట్లు ప్రార్థించుదాం.
4) సోమాలియా దేశములో గల పిల్లలకు మంచి పోషకాహారము కలిగిన ఆహారము లభించునట్లు ప్రార్థించుదాం.

# సెప్టెంబరు 2024



## కరువు

ఇండియా యొక్క మొత్తము ప్రజల శాతములో 22 కోట్లమంది కరువులో జీవిస్తున్నారు. ఈ దేశము యొక్క మొత్తము ప్రజలలో 17% మంది. ప్రపంచములో జీవించే పేదలలో మూడింటిలో ఒకటవ వంతు ఇండియాలో జీవిస్తున్నారు. ప్రజలు కరువులో ఉండుటకు నిరక్షరాస్యత ఒక కారణముగా ఉన్నది. అదే సమయములో బాగా చదివిన వారికి మంచి ఉద్యోగము లభించకుండా, తక్కువ జీతముతోనే జీవితమును గడుపుచున్నారు. ఇండియాలో నిరుద్యోగత ఒక పెద్ద సమస్యగా ఉన్నది. గడచిన 9 సంవత్సరములో 24.8 కోట్లమంది కరువులో నుండి బయటికి వచ్చియున్నారు అని నివేదిక ఒకటి తెలియజేయుచున్నది.



## ప్రార్థన విన్నపములు

1) దారిద్ర్య రేఖకు దిగువనున్న ప్రజల యొక్క జీవనాధారము హెచ్చించబడుటకు ప్రార్థించుదాం.
2) అక్షరాస్యత కలిగిన యవ్వనస్థులకు చదువుకు తగిన ఉద్యోగము దొరుకునట్లు, వారికి మంచి జీతములు లభించునట్లు ప్రార్థించుదాం.
3) దారిద్ర్య రేఖకు దిగువ జీవించే ప్రజలకు ఉపయోగకరమైన పథకములను, చట్టములను ప్రభుత్వము తీసుకొని వచ్చుటకు ప్రార్థించుదాం.
4) ఇండియాలో జీవించే పేదవారికి మంచి విద్య, ఉద్యోగవకాశములు రూపొందుటకును వ్యాపారకేంద్రములు ప్రారంభించి ఉద్యోగవకాశములు అందించబడునట్లు ప్రార్థించుదాం.

## బాల కార్మికులు

ఇండియాలో సుమారు 43.5 లక్షలమంది బాల కార్మికులు కలరు. యూనిసెఫ్ నివేదిక ప్రకారము ప్రపంచమందంతట 5 సంవత్సరములు మొదలుకొని 14 వయస్సుకలిగిన 158 మిలియన్ చిన్నారులు ఇంటి పని తప్ప, ఇతర పనులలో పాల్గొంటున్నారు. వీరు ఒక రోజుకు 20 గంటలు పనిచేయుచున్నారు. లైంగిక వృత్తి, వ్యవసాయం, సన్నకారు వృత్తులలో ఆహార పదార్థములు అమ్మకము చేయు వ్యాపారములలో తక్కువ జీతములో, కుటుంబ పరిస్థితి కొరకు పనిచేయుచున్నారు.



## ప్రార్థన విన్నపములు

1) మన దేశములో బాల కార్మికుల విధానము పూర్తిగా నిర్మూలించబడుటకు ప్రార్థించుదాం.
2) బాల కార్మికుల పరిస్థితి పూర్తిగా నిర్మూలించుటకు ప్రభుత్వము తగిన చర్యలు తీసుకొని, చిన్న పిల్లలు కాపాడబడునట్లు ప్రార్థించుదాం.
3) కుటుంబ పరిస్థితి కారణముగా పనికి వెళ్లే చిన్న పిల్లలు, చిన్న పిల్లలయొక్క కుటుంబములకు ప్రభుత్వము సహాయమునందించి పిల్లలు కాపాడబడునట్లు ప్రార్థించుదాం.
4) వ్యాపారకేంద్రములలో ఎక్కువైన సమయములలో కఠినముగా శ్రమించే పిల్లలను కాపాడి, వారికి తగిన విద్య అందజేయబడునట్లు ప్రార్థించుదాం.

# చిప్పలో ముత్యము



## ఫిలిప్పు

యవ్వన సోదరులకు నా యొక్క హృదయపూర్వక శుభాకాంక్షలు. చిప్పలో ముత్యము అనే శీర్షిక ద్వారా మిమ్మల్ని కలుసుకునుట మిక్కిలి సంతోషకరము. గడచిన నెల్ల ఆదరణ పుత్రుడైనటువంటి బర్నబాను గురించి తెలుసుకున్నాము. ఈనెల మనం చూడబోయే వ్యక్తి పిలిప్పు.

పిలుపు యొక్క ప్రయాణము పంక్తి విచారణ చేయుటలోనే మొదటగా ప్రారంభించబడుచున్నది (అపోస్త 6:5). పిలుపు పంక్తి విచారణ చేయుటలో మాత్రము శ్రద్ధ చూపించకుండా, సువార్త వాక్యమును ప్రసంగించుటకు ప్రారంభించెను ( అపోస్త. 8:5). విశ్వాసము పరిశుద్ధాత్మ నిండినవాడై శక్తితో క్రీస్తును ప్రసంగించెను. ఇతని ద్వారా దేవుడు మహిమ పొందుకొనుటకు ప్రారంభించి అనేక అద్భుతములను చేసెను.

ఐతియోపియా రాజస్త్రీ అయినటువంటి కందాకె అనబడే రాణియొక్క మంత్రికి పరిశుద్ధాత్మ ద్వారా ప్రేరేపించబడి యేసయ్యను గురించి ప్రసంగించి, నీరు గల ఒక స్థలమును చూచి, రథమును ఆపి, పిలిప్పు బాప్తిస్మము ఇచ్చెను. వారు నీటినుంచి నేలమీదికి వచ్చినప్పుడు దేవునియొక్క పరిశుద్ధాత్ముడు పిలిప్పును తీసుకొనిపోయెను. మంత్రి రక్షణ సంతోషముతో తన మార్గమున పోయెను (అపోస్త. 8:36-39). ఇలా పిలిప్పు వెళ్ళిన స్థలమంతా శక్తివంతముగా క్రీస్తుకొరకు పనిచేసెను.

పిలిప్పు యొక్క ప్రయాణము రష్యాలో గల సైత్యాలోను జరిగినది అని చరిత్ర చెప్పుచున్నది. 20 సంవత్సరములు అక్కడ యేసయ్యను గురించి బోధించెను. మరలా టర్కీలో గల ఏరాపోలి, అనబడే నగరములో వచ్చి సువార్త ప్రయాణమును ప్రారంభించెను. ఈ స్థలములో పిలిప్పు యేసు క్రీస్తు కొరకు హతసాక్షిగా మరణించెను.

దీనిని చదివే యవ్వనస్థులారా, పిలిప్పు యొక్క ప్రయాణము పంక్తి విచారణలో ప్రారంభమయినను యేసు క్రీస్తు కొరకు హతసాక్షిగా మరణించుటలోనే ముగిసెను. క్రీస్తు కొరకు తన యొక్క ప్రాణమును లెక్కచేయకుండ ధృఢసంకల్పముతో పరిచర్య చేసెను. మనము కూడ పిలిప్పు వలె విశ్వాసములోను, పరిశుద్ధాత్మలోనే నిండుకొనినవారై క్రీస్తుయొక్క సువార్తను ధైర్యముగా ప్రసంగించవలెను.

**“వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయమందును ప్రయాసపడుము; సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము గద్దించుము బుద్ధిచెప్పుము.” (2 తిమోతి 4:2)**

